




# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176

epaper : https://varthaprabha.com

సమగ్ర వార్తా దినపత్రిక

Circulated Telangana & Andhra Pradesh States


## మృతుల కుటుంబాలకు రూ.3 లక్షల పరిహారం- కిషన్ రెడ్డి



**హైదరాబాద్,సెప్టెంబర్ 3 :(వార్తా ప్రభ ప్రతినిధి)**తెలుగు రాష్ట్రాల్లో వరద పరిస్థితులపై ఎప్పటికప్పుడు ప్రధాని మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా సమీక్ష చేస్తున్నారని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి వెల్లడించారు. దెబ్బతిన్న రహదారులకు మరమ్మతు చేయాలని పీఎంవో ఆదేశించినట్లు తెలిపారు. మృతుల కుటుంబాలకు కేంద్రం రూ. 3 లక్షల పరిహారం ఇస్తుందన్నారు. జాతీయ విపత్తుగా ఎక్కడా ప్రకటించడం లేదని, అవసరమైతే ప్రధాని రాష్ట్రంలో పర్యటిస్తారని చెప్పారు.


సంపుటి : 23 | సంచిక : 167 ది. 04-09-2024 | విజయవాడ | బుధవారం | పేజీలు : 8 | వెల : రూ. 1/-


# వరద సహాయక చర్యల్లో అలసత్వం వహిస్తే కఠిన చర్యలు

- -బాధితులను ఆదుకునేందుకు సర్వ శక్తులూ ఒడ్డుతున్నాం
- -ప్రజలకు నష్టం జరిగితే సహించేది లేదు
- -మీడియా సమావేశంలో సీఎం నారా చంద్రబాబు నాయుడు స్పష్టీకరణ



**విజయవాడ: సెప్టెంబర్ 3 :(వార్తా ప్రభ ప్రతినిధి)** క్షేత్ర స్థాయిలో పర్యటించి బాధితులకు ఆహారం అందజేస్తున్నాం. విపరీతంగా వచ్చిన వరదతో మూడు రోజులుగా ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. వారిని ఇబ్బందుల నుండి బయటకు తెచ్చేందుకు సర్వశక్తులు ఒడ్డుతున్నా. 6 హెలికాప్టర్లు, 30 డ్రోన్లు తెప్పించి బాధితులకు ఆహారం అందజేస్తున్నాం. 179 సచివాలయవాల పరిధిలో...ఒక్కో సచివాలయానికి ఒక సీనియర్ అధికారిని నియమించాం. బాధితుల వద్దకు ట్రాక్టర్లు, వ్యాన్లు, ప్రొక్లెయిన్లు, బోట్లు...ఎలా వెళ్లడానికి సాధ్యమైతే ఆ విధంగా వెళ్లేందుకు ఏర్పాట్లు చేశాం. 32 మంది ఐఏఎస్ అధికారులు విధుల్లో ఉన్నారు. 10 జిల్లాల నుండి బాధితుల కోసం ఆహారం తెప్పిస్తున్నాం. మూడు పూటలా బాధితులకు ఆహారం అందిస్తున్నాం. చివరి వ్యక్తి వరకూ సాయం అందిస్తాం. నా సర్వశక్తులొడ్డైనా బాధితులను ఆదుకుంటా. రెండు రోజులు ఇబ్బంది పడ్డారు...ఇక ఇబ్బంది పడటానికి అవకాశం ఉండకూడదు. ఇప్పటికే అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చాను...వాటిని పాటించకపోతే కఠిన చర్యలకు తీసుకోవడానికి వెనకాడను. ఆహార సరఫరా సమయంలో బాధితులు ఎక్కువగా గుమికూడకుండా ఉంటే మీరుండే ప్రాంతానికే తీసుకొచ్చి అందిస్తాం. ఒక్కో బోటులో నలుగురు సిబ్బంది, ఒక ఆక్టోపస్, ఒక గ్రేహౌండ్ ఉంటారు. సరిగా పనిచేయని పోలీసులను కూడా హెచ్చరిస్తున్నా...ప్రజలకు నష్టం జరిగితే ఊరుకునేది లేదు. రెండు రోజులుగా వరద బాధిత ప్రజలు పడుతున్న బాధలు నేను నేరుగా చూశాను. బిడ్డను బతికించుకోవడానికి భార్యను భర్త వదిలి రావాల్సి వచ్చిందంటే పరిస్థితి ఎంత దారుణంగా ఉందో మనం అర్థం చేసుకోవాలి. వృద్ధులు నడవలేక ఇబ్బందులు పడుతున్నారు. ప్రతి ఇంట్లోకి నీళ్లతో పాటు పాములు వచ్చి చేరుతున్నాయి...దీంతో భయాందోళనకు గురవుతున్నారు. ప్రతి కుటుంబం బాధలో ఉంది..మానవతా దృక్పదంతో పని చేద్దాం. బాధితులు కూడా ఐవీఆర్ఎస్ కాల్ కు సరైన సమాధానం ఇవ్వండి. ఎక్కడ ఆహారం అందలేదో అక్కడికి అధికారులను పంపుతాం. విపత్కర పరిస్థితుల్లో ఉన్నప్పుడు ఎప్పటికప్పుడు సమాచారం అందించాలి.

మూడు రోజులుగా వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటిస్తున్నా....ఇక నుండి ఎవ్వరు పని చేయకపోయినా కఠిన చర్యలు ఉంటాయి. మానవతా దృక్పదంతో పనిచేసే ప్రభుత్వ ప్రతిష్ట పెంచుకుందాం. ప్రజలు కష్టాల్లో ఉన్నప్పుడు సర్వశక్తులు ఒడ్డి కాపాడాలి. నిర్లక్ష్యంగా వ్యవహరించడం మంచిది కాదు. బాధితుల కోసం ఎంతైనా ఖర్చు చేస్తాం. బాధితులంతా సంయమనం పాటించాలి...అరగంట ఆలస్యమైనా అందరికీ న్యాయం చేస్తాం. రాష్ట్రంలోని ప్రజలకు కూడా పిలుపునిస్తున్నా...సమాజంలో బాధ్యత కలిగిన మనం బాధితులకు అండగా నిలవాల్సిన అవసరం ఉంది. ఏ విధంగా సాయం అందిస్తారో మీ ఇష్టం. సాటి మనిషి ఇబ్బందుల్లో ఉన్నప్పుడు భోజనం అందిస్తారా, నిత్యావసర సరకులు అందిస్తారా, పరామర్శించి ధైర్యం చెప్తారా...ఏదైనా మీ శక్తి మేరకకు చేయండి. సమాజం బాగుంటేనే మనం బాగుంటాం. మేము చేయాల్సిన పనులన్నీ చేస్తున్నాం.

### వారిది చెత్త రాజకీయం

కొందరు చెత్త రాజకీయాలు చేయకుండా ప్రజాహితం కోసం పనిచేయాలి. ఆపద సమయంలో కుట్రలు జరుగుతున్నాయి. అధికారులు బాధ్యతాయితంగా పనిచేయాలి. సహాయకచర్యలకు భంగం కలిగించి ప్రభుత్వానికి చెడ్డ పేరు తేవాలని కుట్రలు జరుగుతున్నాయి. ఇలాంటి వాటిని సాహించేది లేదు. మీడియా ప్రతినిధులు కూడా నిర్మాణాత్మకంగా వ్యవహరించాలి...తప్పుడు వార్తలు ప్రచారం చేయడం సమంజసం కాదు. పెద్ద ఎత్తున నీటి ట్యాంకులు తెప్పించి పరిసరాలు శుభ్రం చేస్తాం. మరో కంట్రోల్ రూమ్ కూడా ఏర్పాటు చేస్తాం. ఐదేళ్లు వ్యవస్థలన్నీ నిర్వీర్యం అయ్యాయి...అధికారులు పని చేయడం మానేశారు. ఇప్పటికే విధుల్లో నిర్లక్ష్యం వహించిన కొందరు అధికారులకు షోకాజ్ నోటీసులు కూడా పంపించాం. ఇప్పటికే జక్కంపూడిలో ఓ అధికారిని సస్పెండ్ చేశాం. సరిగా పని చేయకపోతే ఎవరినీ ఉపేక్షించం. మంత్రులు కూడా సరిగ్గా పనిచేయకపోయినా చర్యలు తీసుకుంటాం. మన కుటుంబ సభ్యులు ఒకరు చనిపోతే మనం ఎలా బాధపడతామో అధికారులు కూడా ప్రజల బాధల పట్ల అదే విధంగా ఆలోచించాలి. ఎన్నో ఘటనలు చూశాను...అందుకే నాకు బాధ కలిగింది. వర్షం పడి ప్రజలు ఇబ్బందుల్లో ఉంటే గుడ్లవల్లేరు కాలేజీలో సమస్య అంటూ మాట్లాడుతున్నారు. సిగ్గుంటే ఇలా మాట్లాడతారా.?%ు% రాజకీయ ముసుగులో నేరస్తులుగా ఉండేవారు మా అటెన్షన్ డైవర్ట్ చేసి ప్రజల్ని ఇబ్బందులకు గురి చేయాలని చూస్తున్నారు. ప్రకాశం బ్యారేజీకి కొట్టుకొచ్చిన బోట్లపైనా విచారణ చేస్తాం. బోట్లు తగిలిన చోట్ల పిల్లర్ దెబ్బతింది. ఫుడ్ పాయిజన్ చేస్తున్నారు. బాబాయ్ ని చంపి నారాసుర రక్త చరిత్ర అని నాపై వార్తలు రాసిన వాళ్లపై ఇలాంటి అనుమానులు ఎందుకు రావు.? తప్పులు జరక్కుండా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉంది..దుర్మార్గుల నుండి ప్రజల్ని కాపాడుకుని మనం ముందుకెళ్లాలి. ఏస్థాయిలో తప్పు జరిగినా ఉపేక్షించను. నిన్న, మొన్న కొందరు అధికారులు సరిగా పని చేయలేదు. ప్రజలు కట్టే పన్నుల నుండి జీతాలు తీసుకుంటున్నారని గుర్తుంచుకోవాలి. సమాజానికి తప్పుడు సంకేతాలు ఇచ్చి పరువు పోగొట్టుకోవద్దు. సమాజ హితం కోసం ప్రతి ఒక్కరూ పని చేయాలని కోరుతున్నా.

### 5 నిమిషాలు షో చేసి వెళ్లారు

నిన్న ఐదు నిమిషాలు జగన్ వచ్చి షో చేశారు. కనీసం ఒక్కరికైనా ఒక పొట్లం ఆహారమైనా అందించారా.? ఒక్కరినైనా రక్షించారా..కనీసం పలకరించారా.? వికృత చేష్టలకు పాల్పడుతున్నారు. అంతర్జాతీయ డ్రగ్ మాఫియా డాన్ ఎస్కో బార్ కూడా జగన్ లాగే వ్యవహరించేవారు. వీఆర్ లో పెడితే పని చేయరా...జీతం తీసుకోవడం లేదా.? ప్రజలు ఉంటేనే మనం ఉంటాం. ప్రజలు ఇబ్బందుల్లో ఉంటే కొందరు మీనవేషాలు లెక్కిస్తున్నారు. నేను ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించి, బాధితులకు సాయం అందించాలని ఆదేశించినా క్షేత్ర స్థాయిలో కొందరు అధికారులు పని చేయడం లేదని బాధితులు చెప్తున్నారు. హుద్ హుద్ సమయంలో చేసిన సేవలను నాడు ప్రధాని చూసి అభినందించారు. ఈ వరదలతో ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకునేందుకు ఇక్కడే ఉండి పని చేస్తున్నాం. మూడు రోజులు బిడ్డకు పాలు అందకపోతే ఏ తల్లిదండ్రులైనా బాధపడతారు..అందుకే మానవతా దృక్పదంతో పని చేయాలని చెప్తున్నా. రేపటిలోగా సరిగా పని చేయని అధికారులు తీరు మార్చుకోకపోతే ఇక ఆ తర్వాత మీరే చూస్తారు' అని సీఎం హెచ్చరించారు.

## వేలం ప్రకటన

**మహారాజశ్రీ కృష్ణా జిల్లా మచిలీపట్నం ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో**

**E.P. No. 123/2022 In O.S. No. 70/2020**

**Between :-**

**ఉప్పలపు వెంకట సుబ్రహ్మణ్యేశ్వరరావు ... డిక్రీ హోల్డర్**

**మరియు**

**1. గొడవర్తి రూపవతి**

**2. కుర్మా పావని**

**... జడ్జిమెంటు డెటార్స్**

ఈ దిగువ షెడ్యూలు దాఖలా J.D.Rs తాలూకు స్థిరాస్థిని పై కోర్టు వారి ఎదుట ది. 23-09-2024వ తేదీన ఉదయం గం. 10-30 ని.ల నుండి వేలం వేయబడును. కావున కావలసిన వారు వచ్చి సదరు వేలం తేదిన ఉదయం గం. 10-30 ని.లకు పై కోర్టు వారి యెదుట హాజరై సదరు ఆస్థిని పాడుకొనవచ్చును.

**షెడ్యూలు**

కృష్ణా జిల్లా పెడన సబ్ రిజిస్ట్రారి వారి యిలాకా పెడన టౌన్, పెడన మున్సిపల్ ఏరియాలో గల హరిజనవాడలో డోర్ నెం. 5-7-5, RS No. 598/1A కు చెందినటువంటి RCC బిల్డింగ్ మరియు 90.5 చ.గ.స స్థలం.

2వ జడ్జిమెంటు డెటార్‌కు హక్కు కలిగి ఉండి, జడ్జిమెంటు డెటార్స్ 1 మరియు 2 యొక్క స్వాధీన హక్కు భుక్తములలో ఉన్నటువంటి మరియు జడ్జిమెంటు డెటార్స్ 1 మరియు 2 కలిసి ది. 20-4-2016న సదరు ఆస్థిని పై నెంబరు డిక్రీహోల్డర్‌కు తనఖా పెట్టబడినది.

సదరు వేలం కావలసిన ఆస్థికు హద్దులు :-

తూర్పు : గొడవర్తి రాజమ్మ గారి స్థలం అ. 21.0 లు

దక్షిణం : ఈద పాండురంగారావు గారి స్థలము అ. 21.9 లు

పడమర : పడమట వెంకటేశ్వరరావు గారి స్థలము అ. 21.9 లు

ఉత్తరం : ఈద పాండురంగారావు గారి స్థలము మరియు నడక దారి అ.37.0 లు

యీ హద్దుల మధ్య 90.5 చ.గ. స్థలం మరియు ఆర్.సి.సి. బిల్డింగ్ ఉంది.

అమీనా కిమత్తు : Rs. 9,00,000/- D.H.R. కిమత్తు : Rs. 6,00,000/-

Total Market Value for House and Site as per Market Certificate Land Cost of Rs. 6,30,000/-, Structure Cost of Rs. 6,72,000/-. Total Rs. 13,02,000/-.

**వేలం తేది : 23-09-2024**

ఇట్లు

**ఎమ్. సురేష్ బాబు**


డిక్రీహోల్డర్ తరుపున అడ్వకేట్

మచిలీపట్నం.

02-09-2024.

## ఎనిమిది లక్షల పైగా ఆహార పొట్లాలు పంపిణీ - ఎమ్మెల్యే యార్లగడ్డ

**గన్నవరం : సెప్టెంబర్ 3 :(వార్తా ప్రభ ప్రతినిధి)** మంగళవారం ఉదయం నుంచి సాయంత్రం వరకు వరద బాధిత ప్రాంతాల్లో 8 లక్షలకు పైగా ఆహార పొట్లాలు పంపిణీ చేసినట్లు ఫుడ్ సెక్షన్ ఇంచార్జ్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు తెలిపారు. వరద బాధితులకు అందించేందుకు వివిధ ప్రాంతాల నుంచి వస్తున్న ఆహారాన్ని విజయవాడ ఇందిరా గాంధీ మున్సిపల్ స్టేడియం కు తరలించి అక్కడి నుంచి వరద బాధిత ప్రాంతాలకు పంపిణీ చేస్తున్నారు. ఆహార ప్యాకెట్ల



పంపిణీ బాధ్యత ను గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావ్ కు అప్పగించారు. యార్లగడ్డ ఆధ్వర్యంలో మంగళవారం ఉదయం నుంచి వరద బాధిత ప్రాంతాలకు ఆహారాన్ని శర వేగంగా పంపించి బాధితుల ఆకలి తీరుస్తున్నారు . విజయవాడలోని వరద బాధిత ప్రాంతాలతో పాటు గన్నవరం, మైలవరం నియోజకవర్గం లోని వరద బాధితులకు ఆహారాన్ని ఇక్కడ నుంచి సప్లై చేస్తున్నారు. పలువురు ప్రభుత్వ శాఖల అధికారులు, సిబ్బంది, టిడిపి కార్యకర్తలు, నాయకులు, స్వచ్ఛంద సంఘాల ప్రతినిధులు, వాలంటీర్లు ఫుడ్ పంపిణీలో పాలుపంచుకుంటున్నారు. దాదాపు 100% మందికి ఆహారాన్ని అందించగలిగారు. ఈ సందర్భంగా యార్లగడ్డ వెంకట్రావు మాట్లాడుతూ మంగళవారం 8.22 లక్షల ఆహార పొట్లాలు ఇక్కడికి రాగా వీటిని వాహనాల ద్వారా ఇక్కడినుండి వరద బాధిత ప్రాంతాలకు తరలించి బాధితులకు అందించామన్నారు. ఉదయం అల్పాహారం గా 7.04లక్షల ప్యాకెట్లు పంపించినట్లు తెలిపారు. సియం చంద్రబాబు నాయుడు స్ఫూర్తితో మంత్రులు, ఎమ్మెల్యే లు అధికారుల సహకారం తో బాధితులందరికీ ఆహారాన్ని అందించగలిగామన్నారు.

# కొల్లేరు అక్రమ చెరువుల వల్లే ముంపు

- బెజవాడ దుఃఖః దాయిని బుడమేరు
- కొల్లేరులోకి వరద వేగంగా వెళ్లటమే శాశ్వత పరిష్కారం



**విజయవాడ, సెప్టెంబర్ 3 :(వార్తా ప్రభ ప్రతినిధి)** బెజవాడను ముంచెత్తిన వరదకు భారీ వర్షాలు ఒక కారణం మాత్రమే, అసలు కారణం బుడమేరు ప్రవాహాన్ని క్రమబద్ధీకరణ లేకపోవటమే. ఎన్ని వాగులు వంకలు పొంగినా నీటిని తీసుకునే సామర్థ్యం ఉన్న కొల్లేరు సహజ స్వరూపాన్ని మార్చేయడం మరో కారణం. కొల్లేరు ను కబ్జా చేసి చేపలు, రొయ్యలు చెరువులు చేశారు, అందులోకి వరద నీళ్ళ వేగంగా వెళ్ళే పరిస్థితి లేదు. విజయవాడ మీదుగా 150కిమీ దిగువకు బుడమేరు ప్రవాహం వేగంగా ప్రవహించే అవకాశం లేదు. దిగువకు వరద వెళ్ళే పరిస్థితి లేకపోవడానికి ఆక్రమణలే కారణం. 2005-06లో బుడమేరు వరదల తర్వాత బుడమేరు ప్రవాహాన్ని పోలవరం కుడి కాలవలోకి మళ్లించారు. అయితే కృష్ణా నదిలో వరద ఉంటే బుడమేరు నీరు నదిలోకి వెళ్లదు. బుడమేరు దిగువున విజయవాడ మీదుగా 150- 170.కి.మీ ప్రయాణించి కొల్లేరులో కలవాలి. బుడమేరు చుట్టూ ఆక్రమణలు, కొల్లేరు ముఖ ద్వారంలో చేపల చెరువులు వెరసి విజయవాడను ముంచేసాయి. ఈ చెరువుల రాజకీయంలో అన్ని పార్టీలకు సంబంధం ఉంది. 28, 29 తేదీల్లోనే విజయవాడలో భారీ వర్షాలు కురుస్తాయని కేంద్రం నుంచి అలెర్ట్ ఉన్నా అందుకు తగ్గట్టుగా మనం సిద్ధం కాలేక పోయాము. వరద తగ్గుముఖం పట్టాలి అంటే మరో 48గంటలు పట్టొచ్చు. నీరు, ఆహారం, విద్యుత్ లేక విజయవాడలో సగం నగరం ఇబ్బంది పడుతోంది. వరద ప్రవాహం దిగువకు వెళ్ళే మార్గం లేకపోతే ముంపు తగ్గడానికి రోజుల సమయం పట్టొచ్చువిజయవాడలో ముంపుకు గురైన కాలనీల్లో ఎక్కువ భాగం బుడమేరు కట్ట లోపల నిర్మించిన ప్రాంతాలే.. ఇక్కడ ఇరిగేషన్ కట్టను తొలగించి ప్రజా ప్రతినిధులు నేరుగా రియల్ ఎస్టేట్ వ్యాపారాలు చేశారు. 2010 తర్వాత కొత్తగా వచ్చిన నివాస ప్రాంతాలు బుడమేరు క్యాచ్ మెంట్ ఏరియాలో ఉన్నాయి. అక్కడ ఇళ్లు కట్టిన వారిలో చాలా మందికి అక్కడ బెజవాడ దుఃఖః దాయినిగా పేరొందిన బుడమేరు ప్రవాహం ఉందని కూడా తెలీదు. బుడమేరు గరిష్ఠ సామర్థ్యం వెలగలేరు వద్ద 6500 క్యూసెక్కుల మాత్రమే, వరదల్లో గరిష్ఠంగా 11,500 డిశ్చార్జ్ చేయగలదు. అయుతే వరదల్లో అది 50-60 వేల క్యూసెక్కులను దాటి ప్రవహించిన చరిత్ర ఉంది. ఆ నీరు కృష్ణా నదిలోకి వెళ్ళాలి అంటే తక్కువ లోతులో వెడల్పాటి కాల్వలు ఉండాలి. విటిపిఎస్ ఉండటం వల్ల అక్కడ కాల్వ సామర్థ్యం పెంచే అవకాశం లేదు. భవిష్యత్తులో అయినా బుడమేరు ప్రవాహం కిందకు రావాల్సిందే. దానిని మలుపులు లేకుండా నేరుగా కాలువ తీర్చి దిద్దడం, కొల్లేరులోకి వరద వేగంగా వెళ్ళేలా చూడటం మాత్రమే శాశ్వత పరిష్కారాలు.

## వరద బాధితులకు పవన్ కల్యాణ్ భారీ విరాళం



**అమరావతి: సెప్టెంబర్ 3 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ వరద బాధితులకు భారీ విరాళం ప్రకటించారు. బాధితులను ఆదుకునేందుకు తనవంతు సాయంగా ముఖ్యమంత్రి సహాయ నిధికి రూ.కోటి విరాళం ఇవ్వనున్నట్టు తెలిపారు. బుధవారం సీఎం చంద్రబాబును కలిసి ఈ మేరకు చెక్కు అందజేయనున్నట్టు వెల్లడించారు. విపత్తు నిర్వహణ కమిషన్ కార్యాలయం నుంచి వరద ప్రభావిత ప్రాంతాల్లో పరిస్థితిని పరిశీలించారు. రాష్ట్ర హోం, విపత్తుల నిర్వహణశాఖ మంత్రి అనిత, రెవెన్యూ శాఖ ముఖ్య కార్యదర్శి సిసోడియా, ఇతర ఉన్నతాధికారులతో సమీక్షించారు.

**గత ప్రభుత్వం తీరువల్లే ఈ ఇబ్బందులు..**"ప్రస్తుతం వరద తగ్గుతోంది. అన్ని శాఖలు సమన్వయంతో పనిచేస్తున్నాయి. గత ప్రభుత్వం తీరువల్లే ఈ ఇబ్బందులు. పెద్ద ప్రమాదం తప్పింది. సహాయం కోసం 112, 1070, 18004250101 ఫోన్ చేయండి. ప్రకృతి విపత్తు సమయంలో నిందల కంటే ప్రజలకు సేవ చేసేందుకు ముందుకు రావాలి. భవిష్యత్తులో ఇలాంటివి జరగకుండా ఏం చేయాలనేది మంత్రివర్గంలో చర్చిస్తాం. ప్రతి నగరానికి మాస్టర్ ప్లాన్ తయారు చేస్తాం. వరద నిర్వహణ కోసం బృహత్తు ప్రణాళిక తయారు చేస్తాం. వరద ప్రాంతంలో పర్యటించాలనుకున్నా. కానీ, నా వల్ల సహాయ కార్యక్రమాలకు ఆటంకం కలగకూడదని భావిస్తున్నా. నా పర్యటన సహాయ పడేలా ఉండాలే తప్ప అదనపు భారం కాకూడదు. వరద సమయంలో మా శాఖ క్షేత్రస్థాయిలో పనిచేస్తోంది. నేను రాలేదని నిందలు వేయాలని అంటారు తప్ప.. మరొకటి కాదు"అని పవన్ కల్యాణ్ అన్నారు.

## రైతుల వినియోగదారుల శ్రేయస్సే కృష్ణా మిల్క్ యూనియన్ ధ్యేయం-చైర్మన్ చలసాని



**హనుమాన్ జంక్షన్, సెప్టెంబర్ 3(వార్తాప్రభ)**విజయవాడ లోని విజయా డెయిరీ వరదల కారణంగా మూతపడినప్పటికి వీరవల్లి లోని కామధేను 2 నిర్మించటం వలన రైతులకు గాని వినియోగదారులకు గాని ఎటువంటి ఇబ్బందీ లేకుండా చూస్తున్నామని కృష్ణా మిల్క్ యూనియన్ చైర్మెన్ చలసాని ఆంజనేయులు అన్నారు. సోమవారం సాయంత్రం బాపులపాడు మండలం వీరవల్లి లోని కామధేను మిల్క్ ఫ్యాక్టరీ లో విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ విజయా డెయిరీకి ఈ విపత్కర పరిస్థితి వలన కోట్లాది రూపాయలు నష్టం జరిగిందని అయినా ఈ నష్టాన్ని ఎవరిపై వేయలేమన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆలోచన మేరకు తమ సంస్థ నుండి వరద బాధితులకు కోట్లాది రూపాయలు విలువ చేసే పాలు, పెరుగు గత రెండు రోజులుగా పంపిణీ చేస్తున్నామని చైర్మన్ చలసాని ఆంజనేయులు అన్నారు. మా పాలకవర్గం ముందు ఆలోచనతో వీరవల్లి లో మరొక పాల ఫ్యాక్టరీ నిర్మించటం వలన ఇటువంటి పరిస్థితి లో నిలబడగలిగామని అన్నారు. ఆరు లక్షల లీటర్ల వరకు ఈ ఫ్యాక్టరీ లో ప్రోసెసింగ్ సామర్థం ఉందని అన్నారు. పాలు పాల పదార్థాల్లో నాణ్యత ప్రమాణాల్లో ఎటువంటి తేడా లేకుండా వినియోగదారుల శ్రేయస్సే మాకు ముఖ్యం అని చలసాని అన్నారు. రైతులకు ఎటువంటి ఇబ్బందీ లేకుండా కృష్ణా గోదావరి జిల్లాల్లో ట్రాన్స్పోర్ట్ కష్టమైనా పాలు సేకరిస్తున్నామని చెప్పారు. విజయవాడ ఫ్యాక్టరీ లో ఎంత నష్టం జరిగినా ఎటువంటి ప్రాణనష్టం జరగనందుకు సంతోషంగా ఉందని అన్నారు. ఫ్యాక్టరీ లోకి వెళ్ళే అవకాశం లేనందున కంప్యూటర్ ఇన్ఫర్మేషన్ లేనందున రైతులకు ఇవ్వవలసిన బిల్లులు ఆలస్యం అయ్యిందని రెండురోజుల్లో అందజేస్తామని చెప్పారు.

# ముప్పు ప్రాంతాలను పరిశీలించిన టిడిపి జిల్లా అధ్యక్షులు రఘురాం



**నందిగామ సెప్టెంబర్ 3(వార్త ప్రభ):** మండలంలోనీ ఐతవరం, కంచల ముప్పు ప్రాంతాలు గ్రామాల బాధితులను మంగళవారం ఎన్టీఆర్ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు నెట్టెం రఘురాం పర్యటించారు. మండలంలో ఐతవరం వద్ద 65 నెంబర్ జాతీయ రహదారిపై పొంగి పొర్లుతున్న వరద నీరు. వరద ఉధృతికి కొట్టుకు పోయిన రహదారి ని వరద కు కొట్టుకు పోయినా వాహనాలను కీసరా నుండి కంచల గ్రామానికి వెళ్లే రోడ్డు కు వరదకు గండి పడడంతో అక్కడి కి వెళ్లి నాయకులతో మాట్లాడి ప్రయాణికులకు ఇబ్బంది లేకుండా తాత్కాలిక మరమ్మతులు చేయించి పూర్తి స్థాయిలో స్టాండర్డ్ గా ఉండేలాగా అధికారులతో మాట్లాడి తొందరలో చేసే విధంగా చర్యలు తీసుకుంటామని ఎన్ టీ ఆర్ జిల్లా తెలుగుదేశం పార్టీ నెట్టెం రఘురాం అన్నారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వీరంకి వీరాస్వామి, సీనియర్ నాయకులు రాటకొండ కోటేశ్వరరావు, నియోజకవర్గం ఎస్సీ సెల్ అధ్యక్షులు వర కుమార్ తదితర నాయకులు పాల్గొన్నారు.

# అధైర్య పడవద్దు - అన్ని విధాల ఆదుకుంటాం

■ ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య



**నందిగామ సెప్టెంబర్ 3(వార్త ప్రభ):-** మండలం లోని మాగల్లు,కొండూరు గ్రామాలలో జగ్గయ్యపేట శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ తాతయ్య అధికారులు,స్థానిక నేతలతో కలిసి పర్యటించి దెబ్బతిన్న రోడ్లను,పంట పొలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా తాతయ్య మాట్లాడుతూ అకాల వర్షాలకు దెబ్బతిన్న రోడ్లను త్వరలోనే మరమ్మతులు చేపట్టి ప్రయాణానికి ఆటంకం లేకుండా చేయాలని అధికారులను ఆదేశించారు. అదేవిధంగా అకాల వర్షాలకు దెబ్బతిన్న పంట పొలాలకు అంచనాలు వేయాలని ఒక్క సెంటు కూడా వదలకుండా పంట నష్టం నమోదు చేయాలని అగ్రికల్చర్ అధికారులను ఆదేశించారు. తుఫాను వల్ల జరిగిన అన్ని రకాల నష్టాలను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకువెళ్లి నష్టపరిహారం ఇప్పించే విధంగా చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాగల్లు కొండూరు గ్రామ నాయకులు తోట నాగమల్లేశ్వరరావు అప్పారావు కృష్ణమోహన్, శేషగిరిరావు అబ్బూరి వెంకటేశ్వరరావు గ్రామ కార్యదర్శి రాణి పలు శాఖల అధికారులు రైతులు గ్రామ ప్రజలు ఎన్డీఏ కూటమి నాయకులు పాల్గొన్నారు.

# అధికారులతో ఎమ్మెల్యే తాతయ్య, ఆర్డిఓ రవీంద్ర సమీక్ష

**నందిగామ సెప్టెంబర్ 3 (వార్త ప్రభ)** :-అకాల వర్షాల కారణంగా గ్రామాల్లో విద్యుత్తు, తాగు,సాగునీరు,రోడ్లు,చేతి పంపులు మర మత్తులను మరియు పంట నష్టం అంచనాలను వెంటనే నమోదు చేయాలని నందిగామ రెవిన్యూ



డివిజన్ కార్యాలయంలో ఆర్డిఓ ఏ రవీంద్ర ఆధ్వర్యంలో జగ్గయ్యపేట నియోజకవర్గంలోని అన్ని శాఖల అధికారులతో సమీక్షా సమావేశాన్ని ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్ (తాతయ్య) నిర్వహించారు. నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో అన్ని శాఖల అధికారులు ముఖ్యంగా విద్యుత్,రెవెన్యూ, వ్యవసాయ,పంచాయతీ రాజ్,ఆర్ అండ్ బి, ఆర్డబ్ల్యూఎస్,ఆరోగ్య శాఖల అధికారులందరూ అన్ని గ్రామాల్లో క్షేత్రస్థాయిలో పర్యటించి అన్ని రకాల నష్టాలను అంచనా వేసి గ్రామలలోని ప్రజలను సమన్వయం చేసుకుంటూ శానిటేషన్, తాగునీరు, విద్యుత్ పునరుద్ధరణ,మిగతా అన్ని రకాల సౌకర్యాలను వీలైనంత త్వరగా కల్పించాలని అన్ని శాఖల అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ డివిజనల్ అధికారి నందిగామ మరియు నియోజకవర్గంలోని అన్ని శాఖల అధికారులు ఎన్డీఏ కూటమి నాయకులు పాల్గొన్నారు.

# మేము సైతం అంటూ పచ్చళ్ళు అందించిన తెలుగు మహిళ



**విన్నన్నపేట సెప్టెంబర్ 3 :(వార్తా ప్రభ ప్రతినిధి)**స్థానిక మండల కేంద్రం నుండి మండల తాసిల్దార్ కే లక్ష్మీ కళ్యాణి చేతుల మీదుగా వాసవి క్లబ్ అందిస్తున్న ఆహార పదార్థాలతోపాటు టిడిపి జిల్లా మహిళా ఆర్గనైజింగ్ కార్యదర్శి నాదెళ్ల నాగమణి సత్యనారాయణ దంపతులు 40 కేజీల పచ్చళ్లను అందించారు. తుఫాన్ వరదల సమయంలో నిలువ నీడ లేక అపానా హస్తం కొరకు ఎదురుచూస్తున్న బాధితుల నాలుక పచ్చళ్ళు తినాలనిపిస్తుందని అందుచేతనే తాము పచ్చళ్ళు అందించామన్నారు. వాసవి క్లబ్ అధ్యక్షుడు చక్రవర్తి ఆర్యవైశ్య ప్రముఖులు కుక్కడపు శ్రీనివాసరావు, సెక్రటరీ కేశవ గుప్త, కోశాధికారి జి మధుబాబు కుక్కడపు సతీష్, సంక లక్ష్మణ టిడిపి సీనియర్ నాయకులు ఆకుల రాధ, బీసీ నాయకులు పలకాని మాధవరావు, రెడ్డి వెంకటేశ్వరరావు, మండల విఆర్వో సంఘ అధ్యక్షులు పాండు తదితరులు పాల్గొన్నారు.

# వరద ప్రభావిత ప్రాంతాల్లో హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత

## సహాయక చర్యల్లో పాల్గొన్న ఎమ్మెల్యే ఉగ్ర



**కనిగిరి సెప్టెంబర్ 3 వార్తా ప్రభ ప్రతినిధి** విజయవాడలో భారీ వర్షాలకు జనజీవనం స్తంభించిపోయింది. మంగళవారం హోం శాఖ మంత్రివర్యులు వంగలపూడి అనిత తో కలిసి కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా నగరంలోని ముంపు ప్రాంతాల్లో బాధితులను నేరుగా కలిసి వారి సమస్యలను ఎమ్మెల్యే ఉగ్ర నరసింహ రెడ్డి అడిగి తెలుసుకున్నారు. వివిధ ప్రాంతాల నుంచి వస్తున్న ఆహారం, మంచినీటి ప్యాకెట్లను ముంపు ప్రాంతాల ప్రజలకు అందే విధంగా చర్యలు తీసుకున్నారు. కనిగిరి ప్రాంతం నుండి శాసనసభ్యులు డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి ఆదేశాల మేరకు రెవిన్యూ అధికారులు ఐదువేల మందికి ఆహార ప్యాకెట్లను పంపిణీ చేశారు. అదేవిధంగా మంగళవారం మధ్యాహ్నం ఉగ్ర నరసింహారెడ్డి దగ్గరుండి మంచినీళ్లను, ఆహార ప్యాకెట్లను అందజేశారు. ఇటువంటి విపత్తులు తలెత్తినప్పుడు మానవతా దృక్పథంతో అందరూ దగ్గరుండి మానవాళికి సహాయ సహకారాలు అందించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి తెలిపారు. సహాయక చర్యల్లో ఆయన వెంట చీరాల శాసనసభ్యులు ఎం ఎం కొండయ్య యాదవ్, రాష్ట్ర కార్యదర్శి కోటపాటి జనార్దన్ రావు, తదితర కనిగిరి ప్రాంత నాయకులు ఆయన వెంట ఉన్నారు.

# వరద ప్రభావిత ప్రాంతాలవారికి ఆహారం ప్యాకెట్లు పంపిణీ చేసిన కాకొల్లు, దారపనేని



**కనిగిరి సెప్టెంబర్ 3 వార్తా ప్రభ ప్రతినిధి** విజయవాడ నగరాన్ని అతలాకుచలం చేసిన తుఫాను ప్రభావంతో ఎందరో శరణార్థులు ఆహారానికి నోచుకోని తరుణంలో మధువన్ గ్రూప్ ఆఫ్ హెూటల్స్ వారు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి మూడవ రోజు అయినా మంగళవారం కూడా శరణార్థులకు డిజిపి ద్వారకా తిరుమలరావు, డి పి టి యు దానం, ఆర్టీసీ రమేష్ ఆదేశాలతో భోజనం ప్యాకెట్లు కాకొల్లు నాగేశ్వరరావు, కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్ ఉచితంగా అందజేశారు. ఈ సందర్భంగా మధువన్ గ్రూప్ ఆఫ్ హెూటల్స్ అధినేత కాకొల్లు నాగేశ్వరరావు, దారపనేని చంద్రశేఖర్ మాట్లాడుతూ విజయవాడ ను ముంచెత్తిన తుఫాను ప్రభావంతో ఎంతోమంది శరణార్థులకు భోజనం ప్యాకెట్లను పంపిణీ చేసే కార్యక్రమం ద్వారా తమ వంతు ఔన్నత్యాన్ని చాటుకున్నామని వారు తెలిపారు. మధువన్ గ్రూప్ ఆఫ్ హెూటల్స్ అధినేత కాకొల్లు నాగేశ్వరరావు, కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్ర శేఖర్, చెరుకూరి శీను, డాక్టర్ వీరేంద్ర చౌదరి, యలమంచిలి నాని, దుగ్గినేని వెంకట్ భోజనం ప్యాకెట్ల పంపిణీలో పాల్గొన్నారు.

# వినాయక చవితి విగ్రహ ఏర్పాటుకు అనుమతులు తీసుకోవాలి

■ గణేష్ నవరాత్రులు ప్రశాంతంగా నిర్వహించుకోవాలి... ■ ఎస్ ఐ. ఎస్ కె జుబేదా!!



**భద్రాద్రి కొత్తగూడెం సెప్టెంబర్ 3 :(వార్తా ప్రభ ప్రతినిధి)** సుజాతనగర్ మండల పరిధిలో గణేష్ మండపాల నిర్వాహకులు పోలీస్ పర్మిషన్ తప్పకుండా తీసుకోవాలని సుజాతనగర్ ఎస్ ఐ జుబేదా ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గణేష్ మండపాల కోసం ముందుగా వారు ఏర్పాటు చేస్తున్న గణేష్ ప్రతిమ ఎత్తు ఏర్పాటు చేస్తున్న ప్రదేశం నిమగ్నం తేదీ ప్రదేశం మొదలగు సమాచారం తెలంగాణ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పోలీస్ ప్రోటోకాల్ వెబ్సైట్ హ్ట్రజాం:// **policeportal.tspolice.gov.in/index.htm** ద్వారా మండపాల నిర్వాహకులు పూర్తి వివరాలు నమోదు చేసుకొని రిజిస్ట్రేషన్ చేసుకోవాలి అన్నారు దరఖాస్తు చేసుకున్న అనంతరం స్టేషన్ పోలీస్ అధికారులు ఆన్లైన్ ద్వారా అనుమతులు జారీ చేస్తారు అని అన్నారు. గణేష్ నవరాత్రులు నిర్వహిస్తున్న ప్రతి ఒక్కరూ మైకు పర్మిషన్ డీజేలు విద్యుత్ వారి పర్మిషన్ తీసుకోవాలని మండలంలో ప్రశాంతంగా గణేష్ నవరాత్రులు జరగాలని ఎటువంటి గొడవలు జరగకుండా యువత కమిటీ సభ్యులు జాగ్రత్తలు తీసుకొనీ సుజాతనగర్ మండల పరిధిలో ప్రతి ఒక్కరు పోలీస్ వారికి సహకరించాలని తెలిపారు

# వర్షాలు, సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి!!

■ ఏ చిన్న సమస్య తలెత్తిన ఫోన్ ద్వారా సంప్రదించండి ■ పెద్దెల్లి తేజస్వి ప్రకాష్, 11వ డివిజన్ కార్పొరేటర్



**పెద్దవల్లి/ గోదావరిఖని: సెప్టెంబర్ 3 (వార్తాప్రభ ప్రతినిధి)** వర్షాలు, సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి అని పలు సూచనలు చేశారు రామగుండం నగర పాలక సంస్థ 11వ డివిజన్ కార్పొరేటర్ పెద్దెల్లి తేజస్వి ప్రకాష్. ఈ మేరకు మంగళవారం డివిజన్ పరిధిలో పర్యటించారు కార్పొరేటర్. ప్రజలను నేరుగా కలిసి మాట్లాడారు. ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని, ఏ చిన్న సమస్య తలెత్తినా తెలపాలని ఆ విషయాన్ని అధికారుల దృష్టికి తీసుకెళ్తే వారు పరిష్కరిస్తారు అని అన్నారు. వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధులు గురించి జాగ్రత్తలు తీసుకోవాలని, పరిశుభ్రమైన నీటిని మాత్రమే తాగాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఆమె సూచించారు.

# రుణమాఫీ "కండిషన్స్"పై భగ్గుమన్న బిజెపి!!"

■ ఎన్నికల హామీ పూర్తి అసత్య పూరితం

■ కందుల సంధ్యారాణి, రామగుండం నియోజకవర్గం బిజెపి ఇన్చార్జి



**పెద్దపల్లి/ రామగుండం: సెప్టెంబర్ 3 (వార్తాప్రభ ప్రతినిధి)**రైతు రుణమాఫీ "కండిషన్స్"పై రామగుండం నియోజకవర్గం బిజెపి భగ్గుమన్నది. బిజెపి పార్టీ ఇన్చార్జి కందుల సంధ్యా రాణి ఆధ్వర్యంలో మంగళవారం రామగుండం తహాశీల్దార్ కార్యాలయం ఎదుట పార్టీ నాయకులు, శ్రేణులతో కలిసి బైఠాయించి నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా సంధ్యారాణి మీడియాతో మాట్లాడుతూ.... కాంగ్రెస్ పార్టీ ఎన్నికల హామీ పూర్తి అసత్య పూరితం అని తీవ్రంగా మండిపడ్డారు. మసిపూసి మారేడు కాయ చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వంపై రైతులు విశ్వాసం కోల్పోయారని తీవ్ర స్థాయిలో ఆగ్రహ జ్వాలలు తెలంగాణ వ్యాప్తంగా కనిపిస్తున్నాయి అని అన్నారు. ఇప్పటికైనా ఎన్నికల నేపథ్యంలో ఇచ్చిన హామీ ప్రకారం ఎలాంటి షరతులు లేకుండా క్రాప్ లోన్ తీసుకున్న ప్రతి రైతు యొక్క రుణమాఫీ చేయాలి అని డిమాండ్ చేశారు.

# ఆశవర్కర్ల సమస్యలను పరిష్కరించాలి



**నందవరం సెప్టెంబర్ 3 వార్త ప్రభ**ఆశవర్కర్లు పడుతున్న సమస్యలను పరిష్కరించాలని,మహిళలకు ప్రత్యేక రక్షణ చట్టాన్ని కల్పించాలని సిఐటియు ఆధ్వర్యంలో ఆశవర్కర్లు నందవరం ప్రభుత్వ ఆస్పటల్ నందు నిరసన తెలియజేశారు. ఆశవర్కర్లు మెడికల్ ఆఫీసర్ రేవతికి వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా సిఐటియు మండల అధ్యక్షురాలు శారద మాట్లాడారు. కలకత్తా ట్రైనీ విద్యార్థినీపై అఘాయిత్యానికి పాల్పడిన దుర్మార్గులను కఠినంగా శిక్షించాలి,ఆశ వర్కర్ల వేతనాన్ని పెంచాలి, ఆశ వర్కర్ల కు ఇచ్చిన ఒప్పంద జీవోలను ప్రభుత్వం ఇవ్వాలి, 60 సంవత్సరాల నిండిన ఆశల రిటైర్మెంట్ ను జీవో విడుదల అయ్యే వరకు ఆపాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా మహిళలకు పని ప్రదేశాలలో రక్షణ కల్పించాలి,అన్ని స్థాయిలలో లైంగిక వేధింపుల నిరోధక కమిటీలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళ భద్రతకు ప్రత్యేక చట్టాన్ని అమలుచేసి మహిళలకు రక్షణ కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాగవేణి,చిట్టి,ఫాతిమా,మంజుల, అరుణ జ్యోతి,గిరిజ,రామలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.


# బాధిత కుటుంబాలను కలిసిన అధికారులు



**విస్సన్నపేట సెప్టెంబర్ 3 :(వార్తా ప్రభ ప్రతినిధి)**స్థానిక మండలంలోని పుట్రెల గ్రామంలో తుఫాన్ వలన నష్టపోయిన కుటుంబాలను మండల అధికారులు కలవడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల తాసిల్దార్ కె లక్ష్మీ కళ్యాణి, ఎంపీడీవో ఎస్ వెంకటరమణ, డిప్యూటీ తాసిల్దార్ మోతియా నాయక్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# ఉచిత వక్త శిక్షణా తరగతులు -డాక్టర్ ప్రత్యూష సుబ్బారావు

**విజయవాడ, సెప్టెంబర్ 3 :(వార్తా ప్రభ ప్రతినిధి)** డిగ్రీ నుండి పీజీ



వరకు చదువుతున్న విద్యార్థినీ విద్యార్థులకు ఈ నెల 14 15 తేదీలలో ఉచిత వక్త శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నామని స్టేట్ సమన్వయకర్తలు డాక్టర్ ప్రత్యూష సుబ్బారావు. ఏ ధర్మా రెడ్డి లు ఒక ప్రకటనలో తెలియచేశారు. విద్యార్థినీ విద్యార్థు లలో ఉన్న ఆత్మన్యూన తాభా వాన్ని పోగొట్టి ఆత్మవిశ్వాసాన్ని నింపి తద్వారా వారు అనుకున్న లక్ష్యాలకు చేర్చడానికి ఈ వక్తా శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నామని, ఈ శిక్షణా తరగతులలో పాల్గొనే విద్యార్థులకు ఉచిత వసతి, భోజన మరియు పార్టిసిపేషన్ సర్టిఫికెట్ ఇవ్వబడుతుందన్నారు. ఈ శిక్షణా తరగతులు గుంటూరు జిల్లా తుళ్లూరు మండలం నెక్కల్లు గ్రామంలో ఉన్న ధ్యాన కేంద్రంలో జరుగుతాయని కావున ఈ శిక్షణా కార్యక్రమంలో పాల్గొనదలచిన విద్యార్థిని విద్యార్థులు 90 306 44 44 0 , 81 432 34 555 నంబర్లకు ఫోన్ చేసి మీ పేరును రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సిందిగా కోరారు.

# ప్రజలకు ఎల్లవేళలా ఎమ్మెల్యే తోడు నిలుస్తారు!!

ఆపద వేళ ఆదుకునేది కాంగ్రెస్ ప్రభుత్వం

భారీ వర్షాల నేపథ్యంలో అందరూ అప్రమత్తంగా ఉండాలి

మనాలి రాజ్ ఠాకూర్, మహిళా కాంగ్రెస్ నేత



**పెద్దవల్లి/ రామగుండం: సెప్టెంబర్ 3 (వార్తాప్రభ ప్రతినిధి)**ప్రజలకు ఎల్లవేళలా రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ తోడు నిలుస్తారు అని అన్నారు రామగుండం కాంగ్రెస్ మహిళా నేత మనాలి రాజ్ ఠాకూర్. ఈ మేరకు మంగళవారం...గత మూడు రోజులుగా భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో గోదావరి ముంపు, లోతట్టు ప్రాంతాలను పరిశీలించి ప్రజలకు పలు సూచనలు చేస్తూ ధైర్యాన్ని కలుగజేశారు మనాలి. ఆపద వేళ ఆదుకునేది కాంగ్రెస్ ప్రభుత్వం అని తెలిపారు. వర్షాల నేపథ్యంలో సంబంధిత అధికారులతో ఎమ్మెల్యే మాట్లాడి అన్ని ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు భరోసా ఇచ్చారు. భారీ వర్షాల నేపథ్యంలో అందరూ అప్రమత్తంగా ఉండాలి అని ఎటువంటి ఇబ్బందికర పరిస్థితులు తలెత్తిన అధికారుల నెంబర్లను సంప్రదించాలి అని తెలిపారు.

# వరద బాధితులను ఆదుకోండి

**ప్రాణాలు కోల్పోయినవారి కుటుంబాలకు రూ.25 లక్షల పరిహారం ఇవ్వాలి**

**–బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్**




**భద్రాద్రి కొత్తగూడెం సెప్టెంబర్ 3 :(వార్తా ప్రభ ప్రతినిధి)** రాష్ట్రంలో వరదల కారణంగా ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు రూ.25 లక్షలు,నిరాశ్రయులు ప్రతి కుటుంబానికి 1లక్ష రూపాయల ఆర్థిక సహాయం చేయాలని,ఆస్తి నష్టం అంచనా వేసి తగిన సహాయం అందించాలని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అడ్వకేట్ యెర్రా కామేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.మంగళవారం పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు వరదలో చిక్కుకున్న ప్రజలను ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకొని సౌకర్యాలు కల్పించాలని,వాతవరణ శాఖ మరో ఐదు రోజులు రాష్ట్రంలో విస్తారంగా వర్షాలు కురుస్తాయని ప్రకటన చేసినందున ప్రభుత్వం తక్షణమే లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలన్నారు.బీఆర్ఎస్,కాంగ్రెస్ లు వరదలను రాజకీయం చేస్తున్నాయని,ఒకరినొకరు నిందించుకునే సమయం కాదని,ఇది ప్రకృతి ప్రకోపం కాదని,పాలకుల తప్పిదమని,రియల్టర్ల ధన దాహం,అధికారుల అలసత్వమని గత బీఆర్ఎస్,ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వాలు నిర్లక్ష్యం ఫలితమే నేడు పదుల సంఖ్యలో ప్రాణాలు,వందలాది కుటుంబాలు నిరాశ్రయులు,లక్షలాది ఎకరాల పంట నష్టం,వేలాది కోట్ల ఆస్తినష్టానికి కారణమన్నారు.వరదల వల్ల వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున పునరావాస కేంద్రాల్లో మెడికల్ క్యాంపులు పెట్టి వైద్యం అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మాలోత్ వీరు నాయక్, సాయి, జంగం జెస్వంత్, గోపి చరణ్ తదితరులు పాల్గొన్నారు.

# వరద బీభత్సం....!






**జి.కొండూరు సెప్టెంబర్ 3 :(వార్తా ప్రభ ప్రతినిధి)** :వరద బీభత్సానికి జి. కొండూరు మండలంలోని పలు గ్రామాలలో చెరువులకు గండ్లు పడగా, ఆర్ అండ్ బి ప్రధాన రహదారులు ధ్వంసమయ్యాయి. దీంతో వాహనాల రాకపోకలు స్తంభించిపోయాయి. వాగులపై నిర్మించిన చప్టాలు వరద ఉధృతికి దెబ్బతిన్నాయి.బుడమేరు వాగు పై ఉన్న వంతెన పూర్తిగా ధ్వంసం అయింది.జి.కొండూరు నుంచి వెలగలే రు కందులపాడు,వెల్లటూరు కోడూరు, చిన నందిగామ గ్రామాలకు వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి.వందల ఎకరాలలో పంటలు నీట మునిగాయి.

# వరద బాధితులకు అన్నదానం చేసిన టీడీపీ నాయకులు



**జి.కొండూరు సెప్టెంబర్ 3 :(వార్తా ప్రభ ప్రతినిధి)**: మండల కేంద్రమైన జి.కొండూరు గ్రామంలో వరద బాధితులకు తెలుగుదేశం పార్టీ నాయకులు మంగళవారం అన్నదానం చేశారు.ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా గ్రామంలోని లోతట్టు ప్రాంతా లు వరద ముంపుకు గురయ్యాయి. దీంతో గ్రామంలో కొన్ని కుటుంబాలు వారు నిరాశ్రయులయ్యారు.మైలవరం శాసన సభ్యులు వసంత వెంకట కృష్ణ ప్రసాద్ ఆదేశాల మేరకు తెదేపా నాయకులు మైలవరం ఏఎంసి మాజీ చైర్మన్ వుయ్యూరు వెంకట నరసింహా రావు,మండల పార్టీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పజ్జూరు రవికుమార్,లంక రామకృష్ణ వర ప్రసాద్,మైలవరం నియోజకవర్గ టి ఎన్ టి యు సి అధ్యక్షులు బూరుసు శివ, మైలవరం నియోజకవర్గం బిసి సెల్ అధ్యక్షులు పటాపంచల నరసింహారావు,పజూరు శ్రీనివాసరావు,బాదినేని సీతారామరాజు, కందులు విశ్వ కుమార్, చనుమోను లక్ష్మీ ప్రసన్నకుమార్ (బాబు), వుయ్యూరు రమణ మిత్ర బృందం సౌజన్యంతో సుమారు 600 మంది బాధితులకు భోజనం అందించారు.

# దండుదారి రోడ్డు పునరుద్ధరణ

**కృత్తివెన్ను సెప్టెంబర్ 3 :(వార్తా ప్రభ ప్రతినిధి)** కృత్తి వెన్ను : మండలంలో గల పడతడిక పంచాయతీ పరిధిలో గల దండుదారి గ్రామం రోడ్డు ఇటీవల వర్షాల కారణంగా కోతకు గురై అస్తవ్యస్తంగా తయారైన సంగతి తెలిసిందే. స్కూల్ బస్సులు మరియు కాలేజీ బస్సులు ఈ రోడ్డు వెంబడి వెళ్లాలంటే చాలా కష్టం. ఈ గ్రామంలోని చదువుకునే



విద్యార్థులు వివిధ కళాశాలలకు మరియు స్కూళ్లకు ముఖ్యంగా వర్షాకాలంలో వెళ్లాలంటే భగీరథ ప్రయత్నం చేయాల్సిందే. భారీ వర్షాలకు దండుదారి గ్రామం రోడ్డు పూర్తిగా కోతకు గురైన అంశాన్ని తెలుసుకున్న పెడన శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ దండుదారి గ్రామ రోడ్డుకు మరమ్మతులు చేయాల్సిందిగా వెంటనే ఆదేశాలు జారీ చేయగా ఆయన ఆదేశాల మేరకు కృత్తివెన్ను మండల అధికారి,మరియు డిటి, వీఆర్వో, మరియు సెక్రటరీ తదితరులు గ్రామ తెలుగుదేశం పార్టీ జనసేన బిజెపి నాయకుల సమక్షంలో మరియు పాలపర్తి ప్రకాష్, పాక ఏసు రాజు సమక్షంలో జెసిబి ట్రాక్టర్ సహాయంతో రోడ్డునకు తూములు ఏర్పాటు చేసి పకడ్బందీగా రోడ్డును పునరుద్ధరణ చేయడం జరిగింది. ఈ అంశ పై గ్రామస్తులు హర్షం వ్యక్తం చేసి ప్రధానంగా ఎమ్మెల్యేకు మరియు అధికారులకు ధన్యవాదాలు తెలిపారు.

# వరదబాదితులకు దుప్పట్లు పంపిణీ





**రెడ్డిగూడెం సెప్టెంబర్ 3 :(వార్తా ప్రభ ప్రతినిధి)**, రెడ్డిగూడెం మండలం కేంద్రంలో వరద బీభత్సానికి నిరాశ్రయులై వికాస్ కాలేజీలో ఆశ్రయం పొందుతున్న వారికి ఫ్రెండ్స్ సర్వీస్ సొసైటీ మరియు హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఫర్ ఇండియా వారి ద్వారా దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా హెచ్ ఆర్ సి ఐ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జాయింట్ సెక్రటరీ కె వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ప్రకృతి వైపరీత్యం వలన సంభవించే విపత్తులలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నవారికి తమ వంతుగా తగిన సహాయ సహకారాలు అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమంలో ఫ్రెండ్స్ సర్వీస్ సొసైటీ స్వచ్ఛంద సేవా సంస్థల అధ్యక్షుడు చాట్ల విజయకుమార్, హెచ్ ఆర్ సి ఐ ఎన్టీఆర్ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ జె వెంకటేశ్వరరావు, జిల్లా కోఆర్డినేటర్ పాలెపు ప్రసాద్, ఫ్రెండ్స్ సర్వీస్ సొసైటీ గౌరవ సలహాదారుడు ప్రత్తిపాటి పాల్ఇమ్మానుయేలు, కార్యదర్శి సిహెచ్ హన్న, వైద్య సిబ్బంది హెల్త్ సూపర్ వైజర్ యం భవాని, మాధురి, యం తిరోతేజశ్విని, తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మార్వో తో కలసి సాయన్న చెరువు గండ్లు పరిశీలించిన టీడీపి నాయకులు.



**రెడ్డిగూడెం సెప్టెంబర్ 3 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఇటీవల కురిసిన భారీ వర్షాలతో రెడ్డిగూడెం మండలం నాగులూరు సాయన్న చెరువుకు 4 చోట్ల గండ్లు పడింది.ఈ గండ్లు వలన రెడ్డిగూడెం నుండి మైలవరం రాకపోకలు స్తంభించి పోయాయి. ఈ గండ్లను ఏం.ఆర్. ఓ .తో కలసి మండల తెదేపా నాయకులు పరిశీలించారు.ఇటీవల కురిసిన భారీ వర్షాలతో మండలంలో వలు గ్రావూలు అతలాకుతలమయ్యాయి.నాగులూరు గ్రామంలో సాయన చెరువుకు నాలుగు చోట్ల గండ్లు పడడంతో వరి పంట పొలాలు, మైలవరం విస్సన్నపేట ఆర్ అండ్ బి రహదారి పూర్తిగా ధ్వంసం అయింది.ఈ కార్యక్రమం లో టిడిపి నాయకులు ముప్పిడి నాగేశ్వరరెడ్డి,విజయబాబు వీరస్వామి నాయుడు అశోక రెడ్డి చిన్ని రాజా కిరణ్ రెడ్డి గోపే శ్రీను వెంకటేశ్వరరావు, కిరణ్ రెడ్డి రామ్మోహన్ రెడ్డి రాంబాబు నాగరాజు పలువురు నాయకులు ఎమ్మార్వో తో కలిసి పాల్గొన్నారు.

# డా.చప్పిడి,వనుం శ్రీనివాసరావు లకు అవార్డు ప్రదానం




**కాకినాడ, ఆగస్టు 3 (వార్తా ప్రభ, ప్రతినిధి)**డా.చప్పిడి,అలై.వనుం శ్రీనివాసరావులకు గ్రోత్ అచీవ్మెంట్ అవార్డులను తమిళనాడులోని ఊటీలో జరిగిన అలయన్స్ క్లబ్స్ ఇంటర్నేషనల్ సౌత్ ఇండియా మల్టిపుల్ కౌన్సిల్ సమావేశం,ఇంటర్నేషనల్ బోర్డు సమావేశాల్లో అంతర్జాతీయ అధ్యక్షులు అలై.బాలచంద్రన్ చేతుల మీదుగా గ్రోత్ అచీవ్ మెంట్ అవార్డును చెందిన కాకినాడకు డాక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావు, ఇంటర్నేషనల్ కమిటీ చైర్మన్ అలాగే అలై వనుం శ్రీనివాసరావు డిస్ట్రిక్ట్ గవర్నర్ 106 సంయుక్తంగా ఈ అవార్డును అందుకున్నారు.అలయన్స్ క్లబ్ ఆఫ్ కాకినాడ శ్రీ పద్మారావు అనే జీవితకాల సభ్యుల క్లబ్ ఒకటి అలాగే నాలుగు క్లబ్బులు స్థాపించినందుకుగాను ఈ అవార్డును డా.చప్పిడి, వనుం అందుకున్నారు. ప్రతి ఒక్కరూ సేవ భవంతో ముందుకెళుతూ మరిన్ని క్లబ్బులు స్థాపించి మరింత ప్రజా ఉపయోగకరమైన పనులు చేసేలా అలయన్స్ క్లబ్ నుఅభివృద్ధి చేస్తానని అలయన్స్ గవర్నర్ శ్రీనివాసరావు అన్నారు.మధ్యాహ్నం భోజనం అంతర్జాతీయ అధ్యక్షులు మాట్లాడుతూ గ్రామాలలో కూడా అలయన్స్ సేవలు విస్తరించేలా కృషి చేయాలని కోరారు.డాక్టర్ చప్పిడి మాట్లాడుతూ ఎప్పుడూ ప్రజలతోనే ప్రజలకు ఉపయోగపడేలా అన్ని విధాల సహాయపడతామని సేవలో ముందు ఉంటామని తెలిపారు.వీరిని ఇంటర్నేషనల్ కమిటీ సభ్యులు సౌత్ ఇండియా మల్టిపుల్ కౌన్సిల్ సభ్యులు అభినందించారు కార్యక్రమంలో ఇంటర్నేషనల్ డైరెక్టర్ అలై.మాటూరు శిరీష, ఇంటర్నేషనల్ అడ్వైజర్ అలై కందుల బుచ్చిరాం, అంతర్జాతీయ పూర్వ అధ్యక్షులు అలై.తిరుపతి రాజు,అలై వి ఎం. రావు తదితరులు పాల్గొన్నారు.

# వరద బాధితులకు కోలవెన్ను గ్రామస్తులు ఆహార పొట్లాలు పంపిణీ



**కంకిపాడు ఆగస్టు 3 (వార్తా ప్రభ, ప్రతినిధి )**ఇటీవల కురిసిన కుండపూత వర్షాలకు కృష్ణానదికి, బుడమేరు కాలువ వరద నీరు పోటెత్తడంతో పరివాహక ప్రాంతాలన్నీ వరదమయమయ్యాయి. ఎన్నడు లేని విధంగా కనీ, విని,ఎరగని రీతులు విజయవాడ నగరం నీటి కుండలా మారడంతో ఇళ్లల్లో ఇరుక్కున్నవారు సహాయం కోసం ఎదురుచూస్తున్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సహాయ చర్యలో అందరూ పాలుపంచుకోవాలని పిలుపు ఇవ్వడంతో కోలవెన్ను గ్రామస్తులు సుమారు 2000 మందికి ఆహార పొట్లాలు, వాటర్ బాటిల్స్ ని విజయవాడలోని వరద బాధితులకు పంపిణీకి మంగళవారం సాయంత్రం ట్రాక్టర్ ద్వారా గ్రామస్తులు పంపించారు. ఈ కార్యక్రమంలో టిడిపి గ్రామ పార్టీ అధ్యక్షుడు తుమ్మల జగదీష్, కోలవెన్ను తెలుగు యువత తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ లలో పోషకాహారమాసోత్సవాలు



**మచిలీపట్నం, సెప్టెంబర్ 3 :(వార్తా ప్రభ ప్రతినిధి)** అంగన్వాడీ కేంద్రాల్లో పోషకాహారహార మసోత్సవాలను నిర్వహిస్తున్నారు. ఈనెల ఒకటవ తేదీ నుంచి చివరి వరకు జరుగుతున్నాయి. బాలల సంక్షేమానికి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సమగ్ర శిశు అభివృద్ధి పథకం సిడిపిఓ గ్లోరీ అన్నారు. మంగళవారం నాడు నగర పరిధిలోని దేశాయిపేట లో పోషకాహార మాసోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పిల్లలకు బరువులు తూయడం ఎత్తు చూడటం పోషకాహారం గురించి తల్లిదండ్రులకు వివరించడం లాంటి కార్యక్రమాలను చేపట్టారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ వెంకటేశ్వరమ్మ అంగన్వాడీ కార్యకర్తలు ప్రసన్నలక్ష్మి సుబ్బలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



# బాపులపాడు వి ఆర్ ఎ సుంకర రమాదేవి ఆకస్మిక మరణం

**హనుమాన్ జంక్షన్, సెప్టెంబర్3(వార్తాప్రభ)**మండల కేంద్రమైన బాపులపాడు వి ఆర్ ఎ సుంకర రమాదేవి ( 32 ) మరణించారు. సోమవారం ఉదయం అస్వస్థతకు గురికాగా ఏలూరు హాస్పటల్ కు తరలించారు. పరిస్థితి విషమించడంతో మెరుగైన వైద్యం కోసం విజయవాడ తరలించగా వైద్య పరీక్షలు జరుగుతుండగా సాయంత్రం మరణించింది. ఎం ఆర్ ఓ నాగభూషణం , రెవిన్యూ సిబ్బంది నివాళులర్పించారు.మంగళవారం అంత్య క్రియలు నిర్వహించారు.

# వరద బాధితులకు అండగా షా బుఖారి నిత్య అన్నదాన లంగర్ ఖానా



**ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 03(వార్తా ప్రభ ప్రతినిధి):–** ఇబ్రహీంపట్నంలో వరద బాధితులకు కొండపల్లి హజరత్ సయ్యద్ షా బుఖారి బాబా దర్గా నిత్య అన్నదాత అల్తాఫ్ బాబా అండగా నిలిచారు.స్థానిక గాజుల పేట, ఫెర్రీ డౌన్,ఇసుక రేవు ప్రాంతాల్లో 3000 మంది వరద బాధితులకు మంగళవారం అన్నదానం చేశారు.ఈ సందర్భంగా అల్తాఫ్ బాబా మాట్లాడుతూ వరద బాధితులకు అండగా ఉన్నామని చెప్పేందుకు కుటుంబ సభ్యులతో కలిసి స్వయంగా ఆహారం వడ్డించినట్లు చెప్పారు. గతంలో ఎన్నడూ చూడనంత విపత్తును ఇప్పుడు చూడాల్సి వచ్చిందన్నారు. వేలాది మంది వరదల్లో చిక్కుకుపోయి ఆహారం, తాగునీరు లేక అల్లాడిపోయారని ఆవేదన వ్యక్తం చేశారు.వరద బాధితులకు ఇప్పటి వరకు హజరత్ సయ్యద్ షా బుఖారి బాబా నిత్య అన్నదాన లంగర్ ఖానా ద్వారా 15000 మందికి ఆహారం అందించినట్లు తెలిపారు. అనంతరం మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు కూడా బాధితులకు భోజనాలు వడ్డించారు. ఈ కార్యక్రమంలో అల్తాఫ్ బాబా కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# మున్సిపల్ నూతన కమిషనర్ గా పదవీ బాధ్యతలు చేపట్టిన సురేష్ రెడ్డి

**నూతన కమిషనర్ కు శుభాకాంక్షలు**

**తెలియజేసిన డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్,**



**జవహర్ నగర్, నవంబర్,28:(వార్తా ప్రభ)**జవహర్ నగర్ మున్సిపల్ కార్పోరేషన్ నూతన కమీషనర్ గా బాధ్యతలు చేపట్టిన సురేష్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసిన జవహర్ నగర్ డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్, ఈ సందర్భంగా వారికి పుష్ప గుచ్చం అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ఎడ్ల శ్రీనివాస్ రెడ్డి,కో– ఆప్షన్ సభ్యురాలు శోభ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి వెయిట్ లిఫ్టింగ్ చాంపియన్షిప్ పోటీలో సత్తా చాటిన జవహర్ నగర్ నివాసి చిరంజీవి



**జవహర్ నగర్,ఆగస్టు,03:(వార్తా ప్రభ)**రాష్ట్రం స్థాయి వెయిట్ లిఫ్టింగ్ చాంపియన్షిప్ పోటీలు శనివారం భూదాన్ పోచంపల్లి మండలం జూలూరు గ్రామం లో ప్రారంభమయ్యాయి. పోటీలను అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షురాలు శృతి ప్రారంభించారు.రాష్ట్రంలోని 28 జిల్లాల నుంచి 200 మంది క్రీడాకారులు పోటీల్లో పాల్గొంటున్నట్లు తెలిపారు. టోర్నమెంట్లో జూనియర్ విభాగం లో గోల్డ్ మెడల్ సీనియర్ విభాగంలో సిల్వర్ మెడల్ సంపాదించుకున్న మేడ్చల్ జిల్లా జవహర్ నగర్ వాసి చిరంజీవిని మేయర్ శాంతి కోటేష్ గౌడ్ శాలువాతో సత్కరించి అభినందించారు. యువతకు క్రీడల్లో రాణించి, ఎన్నో పథకాలు సాధించాలని వారు కోరారు.

# ఏ కష్టం వచ్చినా సేవకు సిద్ధం

**వరద బాధితులకు నిత్యావసర సరుకులు పంపిణీ**

**ఇబ్రహీంపట్నం సెప్టెంబర్ 03(వార్తా ప్రభ ప్రతినిధి):–** ప్రజలకు ఎప్పుడు ఏ కష్టం వచ్చినా అండగా ఉండటానికి తాము సిద్ధంగా ఉన్నావని మరోసారి రుజువు చేశారు కాలుష్య నియంత్రణ పోరాట సమితి సభ్యులు.ఇటీవల కురిసిన భారీ వర్షాలకు కొండపల్లి శాంతినగర్ జలమయం అయ్యి ప్రజాజీవనం అస్తవ్యస్తమైనది. ఆ రోజు ముంపు బాధితులను రక్షించేందుకు కీలకపాత్ర పోషించారు పోరాట సమితి సభ్యులు. అంతటితో వారి సేవా ఆగలేదు.. ముంపు ప్రాంత ప్రజలకు మరింత సహాయం అందించేందుకు చేయి చేయి కలిపి ముందుకు వచ్చారు.బాధితుల కు కాలుష్య నివారణ పోరాట సమితి ఆధ్వర్యంలో మంగళవారం నాడు నిత్యవసర సరుకులను పంపిణీ చేశారు.5 కేజీల బియ్యం, కేజీ నూనె, కందిపప్పు, ఉల్లిపాయలు, కూరగాయలు, లతో కూడిన వంట చేసేందుకు అవసరమైన నిత్యవసర సరుకులను బాధితులకు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో పోరాట సమితి అధ్యక్షుడు చెరుకుమల్లి సురేష్,బోలియశెట్టి శ్రీకాంత్, అవులూరి వెంకటరెడ్డి, కరిముల్లా, ఎం ఏ హైదర్, రాజేంద్ర, మాధురి, , భవాని, నాగరాజు, భద్ర, అనిల్ దాని,ఎర్రంశెట్టి నాని, శ్రీలక్ష్మి, స్వాతి, సాహితి, నాగమణి, నగీన తదితర సభ్యులు పాల్గొన్నారు.



# రైతాంగాన్ని రాష్ట్రప్రభుత్వం ఆదుకుంటుంది

## ఎమ్మెల్యే కాగిత భరోసా



**పెడన సెప్టెంబర్ 3 :(వార్తా ప్రభ ప్రతినిధి)** భారీ వర్షాలకు దెబ్బతిన్న రైతులను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకుంటుందని స్థానిక శాసనసభ్యులు కాగిత ప్రసాదం అన్నారు. మంగళవారం నాడు మండలంలోని పలు గ్రామాల్లో ఆయన పర్యటించారు. చెన్నూరు చేవేంద్ర ముచ్చిలిగుంట పెనుమల్లి చోడవరం పుల్లపాడు బల్లిపర్రు తదితర గ్రామాల్లో పర్యటించి ముంపుకు గురైన పొలాలను పరిశీలించారు. ముంపుకు గురైన రైతులు ఎవరూ కూడా ఆందోళన చెందవలసిన అవసరం లేదని భరోసా ఇచ్చారు. కాగితాతో పాటు జెడ్పిటిసి అర్జా వెంకట నగేష్ మండల టిడిపి అధ్యక్షుడు సలపాటి వీరప్రసాద్ ప్రధాన కార్యదర్శి శీరం ప్రసాద్ జనసేన సమన్వయకర్త పంచకర్ల సురేష్ బాబు మండల జనసేన అధ్యక్షుడు వూచ వెంకయ్య కాగిత వాసు గంధం గోపాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# భార్య జయప్రద జ్ఞాపకార్థం లయన్ మేడికొండ బుచ్చి బాపయ్య ప్రతి ఏటా సేవా కార్యక్రమాలు




**హనుమాన్ జంక్షన్, సెప్టెంబర్ 3 (వార్తాప్రభ)** సీనియర్ లయన్స్ క్లబ్ నాయకులు మేడికొండ బుచ్చిబాపయ్య తన బార్య జయప్రద 8 వ వర్ధంతి సందర్భంగా మంగళవారం హనుమాన్ జంక్షన్ లోని ఆదిత్య బదిరుల ( మూగ చెవిటి ) పాఠశాలకు ఒక కింటాల్ బియ్యం, 5,000 వేల రూపాయలు నగదు అందించారు. అలాగే విజయవాడలో ప్రతి రోజూ లయన్స్ నాయకులు చేస్తున్న అన్నసమారాధన కార్యక్రమానికి తన బార్య జయప్రద పేరున 5,000 వేల రూపాయలు నగదు రూపంలో వారికి పంపించారు. తన జీవితకాలం తన బార్య జయప్రద పేరున ప్రతి సంవత్సరం సేవాకార్యక్రమాలు చేస్తానని మేడికొండ బుచ్చి బాపయ్య అన్నారు. ఆదిత్య బదిరుల పాఠశాల కు ప్రతి సంవత్సరం ఇలాగే అందిస్తున్నానని అన్నారు. విజయవాడలో లయన్స్ నాయకులు చేస్తున్న అన్నసమారాధన కార్యక్రమానికి మనుమరాలు నర్రా కళ్యాణి జన్మదినం సందర్భంగా, నవంబర్ 27 మరో మనుమరాలు దేవినేని రజిత జన్మదినం సందర్భంగా అన్న సమారాధన నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ హనుమాన్ జంక్షన్ ప్రెసిడెంట్ కళ్ళేపల్లి నారాయణరావు, జిల్లా కార్యవర్గ సభ్యులు నందిగ0 స్వామి, గూడపాటి రత్న శేఖర్, అక్కినేని ఫణీంద్ర, లయన్స్ గ్లోబల్ ప్రెసిడెంట్ తాడి రంగారావు, లయన్ అక్కినేని రాఘవేంద్రరావు, మాకినేని శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాలను అన్ని విధాలా ఆదుకుంటాం

## పాలకుర్తి నియోజకవర్గ శాసనసభ్యురాలు మామిడాల యశస్విని ఝాన్సీ రెడ్డి

**పాలకుర్తి సెప్టెంబర్ 3 (వార్తా ప్రభ)** మండలంలోని వావిలాల సబ్టేషన్ వద్ద మంగళవారం ఉదయం సుమారు ఎనిమిది గంటల ప్రాంతంలో ఆర్టీసీ బస్సును ఎదురుగా వస్తున్న లారీ వేగంతో వచ్చి ఢీకొట్టడంతో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ఘటనలో ముగ్గురు వ్యక్తులు మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న పాలకుర్తి నియోజకవర్గం శాసన సభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి అనుమండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డిలు హుటా హుటిన ఘటన స్థలానికి చేరుకొని, దిగ్భ్రాంతి వ్యక్తంచేశారు. ఈ ఘటనకు సంబంధించి పూర్వపరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రమాదానికి గురైన బాధితులను పాలకుర్తి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి, నాణ్యమైన వైద్య సేవలు అందించాలని ప్రభుత్వ అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డిలు మాట్లాడుతూ ఇలాంటి సంఘటన నియోజకవర్గంలో జరగడం బాధాకరమన్నారు. ఈ ఘటనలో మరణించిన వ్యక్తులకు ఒక్కొక్కరికి ఐదు లక్షల రూపాయల ఎక్స్గ్రేషియా ప్రభుత్వం నుండి అందే విధంగా కృషి చేస్తామని, చెప్పారు బాధిత కుటుంబాలను అన్ని విధాల ఆదుకుంటామని, వారు తెలిపారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా అధికారులు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని వారు కోరారు.



# వరదల్లో గల్లంతై ఇప్పటికి ఆరుగురు మృతి



**జి.కొండూరు సెప్టెంబర్ 3 :(వార్తా ప్రభ ప్రతినిధి)**:ఎన్టీఆర్ జిల్లా,మైలవరం నియోజకవర్గంలో జలదిగ్బంధంలో చిక్కుకొని ఇప్పటికి ఆరుగురు ప్రాణాలు కోల్పోయారు.జి.కొండూరు, మైలవరం, రెడ్డిగూడెం మండలాల పరిధిలో బుడమేరు వాగు ,పులి వాగుతో పాటు వివిధ వాగులలో గల్లంతైన ఆరుగురు శవమై కనిపించారు.జి.కొండూరు మండలం గంగినేనిపాలెం గ్రామానికి చెందిన నన్నెబోయిన వెంకటేశ్వరరావు ఆగస్టు 31న ఇంటిగోడ కూలి మృతి చెందాడు.మైలవరం మండలం వెల్వడం గ్రామానికి చెందిన శెట్టిపల్లి కృష్ణారెడ్డి (46) ఆగస్టు 31న రాత్రి బుడమేరు ప్రవాహంలో గల్లంతై మృతి చెందాడు.అనంతవరం గ్రామానికి చెంది న తుపాకుల వెంకటేశ్వరరావు (52) ఆగస్టు 31న వరద ప్రవాహంలో చిక్కుకొని ప్రాణాలు కోల్పోయాడు. ఆయన మృతదేహం పొందుగుల గ్రామ శివారు పంగిడి చెరువులో సోమవారం దొరికింది.అదే రోజు వరద ప్రవాహంలో గల్లంతైన జి.కొండూరు మండలం హెచ్.ముత్యాలంపాడు గ్రామానికి చెందిన చల్లా మోహన్ కృష్ణ (32) మృతదేహం ఆదివారం సాయంత్రం లభ్యమైంది.హెచ్.ముత్యాలంపాడు గ్రామానికే చెందిన గొర్రె శివ పార్వతి(26) ఆదివారం తన భర్తతో కలిసి ట్రాక్టర్ లో వెళ్తుండగా ట్రాక్టర్ బోల్తా పడటంతో గల్లంతయ్యి చనిపోయింది.మరోవైపు రెడ్డిగూడెం మండలం భవానీపురం గ్రామానికి చెందిన కొసరాజు వెంకటేశ్వర రావు (76)ప్రమాదవశాత్తు చెరువులో పడిన మృతి చెందాడు.

# పేద మరియు లోతట్టు ప్రాంతాల ప్రజలను ఆదుకోండి

## అంటు రోగాలు ప్రభలకుండా తగు జాగ్రత్తలు తీసుకోండి.

## -అధికారులకు బి. సి.నేత "భేరి నేతృత్వంలో వినతిపత్రం

**హైదరాబాద్, సెప్టెంబర్ 3 :(వార్తా ప్రభ ప్రతినిధి)** తెలంగాణ రాష్ట్ర బీసీ ఐక్యవేదిక అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ మరియు బిసి ఫెడరేషన్ అధ్యక్షులు, చైతన్య వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు ఆర్కే సాయన్న ముదిరాజ్ ఆధ్వర్యంలో ప్రభుత్వానికి జోనల్ కమిషనర్ కు ప్రకృతి విపత్తు భారీ వర్షాల ఉగ్రరూపంతో వర్షం వరద బీభత్సం గురించి మెమొరండం సమర్పించడం జరిగింది. ప్రజావాణి ఇంచార్జ్ కలెక్టర్లకు ఇవ్వడం జరిగింది. తెలంగాణ రాష్ట్రం హైదరాబాద్ తో సహా అన్ని జిల్లాల్లో భారీ వర్షాల కారణంగా రోడ్లు, కాలనీ గృహాలు మునిగిపోయి లోతట్టు ప్రాంతాల్లోని పేద బస్తీ ప్రజలు అందరూ నిరాశ్రులైనట్లు వారు పేర్కొన్నారు. వెంట వెంటనే వర్షాలు రావడం నదులు, వాగులు, వంకలు, కాలువలు ఏరులై పారటం వల్ల జల దిగ్బంధం లోతట్టు ప్రాంతాలు కాలనీలు మునిగి ప్రజలు అష్ట కష్టాల పడుతున్నట్లు భేరి కలెక్టర్ కు తెలిపారు. మూడు రోజుల వర్ష బీభత్సం ఖమ్మం జిల్లాను మరి కొన్ని ప్రాంతాలను జిల్లాల్లో కూడా అతలక్కుతలం చేసినట్లు చెప్పారు.కొన్ని చెరువులకు కూడా గళ్ళు పడ్డాయనీ,.. పంటలు నీట మునిగి వ్యవసాయదారులకు అపారనష్టం కలిగించాయన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఖమ్మం జిల్లా మరి జిల్లాలు పర్యటించి కొన్ని విషయాల్లో ఆయన ప్రజలకు తాత్కాలిక సహాయం ప్రకటించిన ప్రజలు సంతోషంగా లేరన్నారు. నిలువ నీడ లేక కొంతమంది బిల్డింగ్ పైకి ఎక్కి ప్రాణాలు కాపాడుకున్నారన్నారు. ఇళ్లలోకి కూడా నీరు వచ్చినదనీ, ఆదిలాబాద్, వరంగల్, నల్గొండ, ఖమ్మం జిల్లాలకు మరియు హైదరాబాదులో కూడా ప్రజలు అష్టకష్టాల పాలవడం మనం టీవీలో చూస్తూనే ఉన్నమాన్నారు.. నెల రోజుల నుండి వైరస్ జ్వరాలు పీడిస్తున్న సమయంలో ఈ భారీ వర్షాలు రావడం ప్రకృతి బీభత్సం జరిగి అపార నష్టం కోట్లలో జరిగిందన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు




వ్యవసాయదారులను, పేద ప్రజలను ముఖ్యంగా లోతట్టు ప్రాంతాల్లో ఉన్న కాలనీలు మునిగిన వాళ్లకు ప్రత్యక్షంగా సహాయం చేసి నిరాశ్రయులైన వారికి ఫంక్షన్ హాల్స్ లో ఆశ్రయం కల్పించి ఆహార పొట్లాలు నీళ్లు వసతి కల్పించాలని ప్రజానీకం తరపున కోరుకుంటున్నట్లు వారు పేర్కొన్నారు.ఈరోజు ఈ సందర్భంగా జిహెచ్ఎంసి జోనల్ కమిషనర్ కి ఒక మెమొరండం సమర్పించడం జరిగింది. వర్ష బీభత్సానికి గురి అయిన ప్రజానీకానికి కట్టుబట్టలతో అన్ని పోగొట్టుకున్న వారికి సహాయం చేయాలని కలెక్టర్ ఆఫీసులో ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి అందరికీ అన్ని విధాల సహాయం చేసి ఆదుకోవాలని మనవి చేస్తున్నామని మెమోరాడం సమర్పించడం జరిగింది. రోడ్లలో మురికి నీరు డ్రైనేజ్ పొంగిపోరలటం మరియు బురద గుంటల తయారైన రోడ్లు ఈ విధంగా ఉన్న ఈ టైంలో ప్రజలందరూ రోగాల బారిన పడే అవకాశం ఉంది కావున దయచేసి ప్రభుత్వ ఆసుపత్రులు డాక్టర్లను అప్రమత్తం చేసి మెడికల్ క్యాంపులు నిర్వహించి ఆరోగ్యపరంగా ప్రజలను ఆదుకోవాలి ఎక్కడికక్కడ మెడిసిన్స్ కూడా ఇవ్వాలని కోరడం జరిగింది. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ఐక్యవేదిక అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని ఇంక కొన్ని రోజులపాటు వర్షం బీభత్సం సృష్టించే ఛాన్స్ కూడా ఉందని వాతావరణ శాఖ వారు తెలుపుతున్నారు. ప్రభుత్వము ప్రభుత్వ అధికారులు వెంటనే చర్యలు తీసుకొని ప్రజల కష్టాలు దూరం చేయాలని తెలుపడం జరిగింది బీసీ ఫెడరేషన్ మరియు చైతన్య పీపుల్స్ వెల్ఫేర్ ఫెడరేషన్ అధ్యక్షులు ఆర్కే సాయన్న ముదిరాజ్ ఎలియాస్ సాయికుమార్ ప్రజలు ప్రకృతి వర్ష బీభత్సం వల్ల జరిగిన నష్టం వ్యవసాయాన్ని నమ్ముకున్న రైతులను ఆదు కోవడానికి ప్రభుత్వం నష్టాలను ఎదుర్కొనడానికి సిద్ధంగా ఉండాలని ప్రభుత్వాలు ప్రభుత్వాధికారులు మరియు ప్రజా ధనవంతులు తమ చేతనైన సహాయం చేసి ఈ కష్టకాలంలో ప్రజలను ముఖ్యంగా పేద ప్రజానీకానికి ఆదుకోవాలని కష్టాలు తీర్చాలని మనవి చేసుకున్నాము. ఈ కార్యక్రమంలో ఎస్సీ ప్రెసిడెంట్ నరసింహ మరియు ఉపాధ్యక్షులు శ్యాం కుమార్ పాల్గొని జోనల్ కమిషనర్ కు మెమోరాండం ఇవ్వడం జరిగింది. వినతిపత్రం కాపీలను సీఎం ఆఫీసుకు సంబంధిత అధికారులకు పంపించడం జరిగింది.

# భారీ వర్షాల గ్రామాల్లో పర్యటించిన వ్యవసాయ శాఖ సైంటిస్టులు, అధికారులు



**పెడన సెప్టెంబర్ 3 :(వార్తా ప్రభ ప్రతినిధి)** మండలంలోని ముచ్చలి గుంట గ్రామములో వ్యవసాయ శాఖ అధికారులు సైంటిస్టులు పర్యటించారు. అధిక వర్షాలకు ఇసుక పర్రు మీడియం డ్రెయిన్ కట్టతెగడం వలన మునిగిన వరి పైర్లను రైతులకు కలసి పరిశీలించారు. దానికి తీసుకోవలసిన తగు సమయానుకూల జాగ్రత్తలు గురించి వివరించారు.విత్తిన ఏడు నుండి 30 రోజుల మధ్యలో నారు 5 కన్నా ఎక్కువ రోజులు మునిగితే నారు దెబ్బతినే అవకాశం ఉంది మునిగిన నారుమడిలో నుండి నీరు ఐదు రోజులలోపు పూర్తిగా బయటకు తీసిన తర్వాత ఐదు సెంట్ల నారు మడికి ఒక కిలో యూరియా ఒక కిలో పొటాష్ వేసుకోవాలి. మొక్క నిలదుక్కుకున్న తర్వాత లీటరు నీటికి ఒక గ్రాము కార్బన్డజిం లేదా రెండు గ్రాముల కార్బన్డజిం మరియు మ్యాంకోజబ్ కలిపిన మిశ్రమం గాని పిచికారి చేయాలి.పిలక దశలో సాధారణ రకాలు ఐదు రోజుల వరకు నీట మునిగిన బ్రతికే అవకాశం ఉంది.పిలక దశలో సాధారణ రకాలు ఐదు రోజుల వరకు నీట మునిగిన బ్రతికే అవకాశం ఉంది పిలక దశలో వరి పంట నీట మునిగితే నీరు బయటకు తీసిన తరువాత ఎకరానికి 20 కిలోల యూరియా మరియు 20 కిలోల పొటాష్ వేసుకోవాలి ఈ విధంగా బూస్టర్ డోస్ వేసుకోవడం వలన మొక్క ముంపు ప్రభావం నుండి త్వరగా కోలుకుంటుంది. కోలుకున్న తర్వాత కుళ్ళు తెగులు రాకుండా లీటర్ నీటికి ఒక గ్రాము కార్బన్ డజిం లేదా రెండు గ్రాముల కార్బన్డజిం మరియు మ్యాంకొజబ్ కలిసిన మిశ్రమం గాని పిచికారి చేసుకోవాలి. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాస్త్రవేత్తలు డా.నాగేంద్రం డా.శ్రీలత డా.లహరి మండల వ్యవసాయ అధికారి ఇన్చార్జి నూరున్నీసా వాస శ్రీరామ్ రైతులు పాల్గొన్నారు.

# విజయవాడ నగర వరద బాధితులకు బూరగడ్డ వితరణ

## ఆకలితో అల్లాడుతున్న అన్నార్తులను ఆదుకున్న వేదవ్యాస్



**పెడన సెప్టెంబర్ 3 :(వార్తా ప్రభ ప్రతినిధి)** భారీ వర్షాలు వరదలు విజయవాడ నగరాన్ని అతలాకుతలం చేసిన నేపథ్యంలో వేలాదిమంది ఆకలితో అలమాటిస్తున్నారు. కనీస సౌకర్యాలు కూడా లేక వరద బాధితులు అల్లాడిపోతున్నారు. ముఖ్యంగా ఆహార పదార్థాల కొరత వెంటాడుతుంది. వీరిని ఆదుకునేందుకు కూటమి నాయకులు అర్ధరాత్రి అపరాత్రి అనకుండా శ్రమిస్తున్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పిలుపుమేరకు నాయకులు కూడా తమదైన శైలిలో పనిచేస్తున్నారు. ఇందులో భాగంగానే టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ శాసనసభ్యులు బూరగడ్డ వేదవ్యాస్ కూడా స్పందించారు. తమ అధినేతను ఆదర్శంగా తీసుకొని అన్నార్థులను ఆదుకునేందుకు నడుంబిగించారు. ఇందులో భాగంగా మంగళవారం నాడు విజయవాడలోని పలు ప్రాంతాలలో ఆహార పొట్లాలను పంపిణీ చేశారు. శ్రీనగర్ కట్ట పులిపాక ప్రాంతాలలో వరద బాధితులను ఆదుకునేందుకు ఇంటింటికి తిరిగి మరీ ఆహార పొట్లాలనుఅందించారు.ఆయ న తన సతీమణితో కలసి ఇంటింటికి తిరిగి ఆకలితో అలమటిస్తున్న వారిని గుర్తించి వారికి స్వయంగా ఆహారాన్ని అందజేశారు. మోకాటి లోతు నీళ్లలో ఉన్న గృహాలను చూసి వ్యాస్ చలించి పోయారు. గృహాలలోకి వెళ్లి పాడైపోయిన వస్తు సామాగ్రిని చూసి ఆయన ఆవేదన చెందారు. ఎవరూ కూడా ఆందోళన చెందవలసిన అవసరం లేదని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు బాధితులను తప్పకుండా ఆదుకుంటారని వ్యాస్ భరోసా కల్పించారు. స్థానిక కూటమి నాయకులు కూడా వీరికి సహాయంగా పనిచేశారు.

# సీనియర్ జర్నలిస్ట్ జబ్బార్ ను పరామర్శించిన పాత్రికేయులు

**మైలవరం సెప్టెంబర్ 3 :(వార్తా ప్రభ ప్రతినిధి)**:మైలవరం మండలం ఆంధ్రప్రభ విలేకరి జబ్బర్ ను ఆంధ్రప్రదేశ్ మీడియా ప్రొఫెషనల్ అసోసియేషన్ సభ్యులు పరామర్శించారు.మైలవరం పట్టణంలోని చంద్రబాబు నగర్ సమీపం లో ఉన్న అంబేద్కర్ నగర్ లో జబ్బార్ నివాసం సమీపంలో ఉన్న బుడమేరు వాగు కు పెద్ద ఎత్తున వరద రావడంతో నివాసం (ఇల్లు)ఒకవైపు పాక్షికంగా నీటి కోతకు గురై దెబ్బతింది. సమాచారం తెలుసు కున్న ఆంధ్రప్రదేశ్ మీడియా ప్రొఫెషనల్స్ అసోసియేషన్ సభ్యులు, మరియు మైలవరం ప్రెస్ క్లబ్ సభ్యులు సీనియర్ జర్నలిస్ట్ జబ్బార్ ను పరామర్శించేందుకు ఆయన నివాసానికి వెళ్లారు.సుమారు 25 సంవత్సరాల నుంచి పాత్రికేయవృతిలో కొనసాగుతూ జర్నలిస్టుగా తన వృత్తి ధర్మాన్ని పాటిస్తూ ప్రజలకు సేవలు అందిస్తున్నారు.ప్రభుత్వం తనకు మంజూరు చేసిన స్థలంలో జబ్బార్ రెండు సంవత్సరాల క్రితం నూతనంగా గృహాన్ని నిర్మించుకు న్నారు.పాత్రికేయ వృత్తిలో జీతాలు రాదని తెలిసినా కేవలం సామాజిక స్పృహతో తనకి ఇష్టమైన వృత్తిలో రాణించుకుంటూ ఎన్నో కష్ట నష్టాలను ఓర్చుకొని రూపాయి రూపాయి కూడా పెట్టుకుని ఓవైపు పిల్లలను చదివించు కుంటూనే గృహాన్ని నిర్మించుకున్నాడు. బుడమేరు వాగులో జంగిల్ క్లియరెన్స్ చేపట్టినట్లయితే వరద ఇళ్ళ మీదకు వచ్చేది కాదని జబ్బార్ వెల్లడించాడు. ఏపిఎంపిఏ జిల్లా అధ్యక్షులు బొడ్డు విజయ్ మాట్లాడుతూ సీనియర్ పాత్రికేయులు జబ్బర్ కుటుంబానికి తోటి జర్నలిస్టులుగా అండగా ఉంటామ ని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రొఫెషనల్స్ అసోసియేషన్ రాష్ట్ర నాయకులు పసుపులేటి చైతన్య ఏపిఎంపిఏ జిల్లా జాయింట్ సెక్రెటరీ వీసం సురేష్ బాబు, మైలవరం ప్రెస్ క్లబ్ సభ్యులు తుపాకుల హరికృష్ణ,సాక్షి టీవీ మాధవ్ ,10టివి జి.నాగరాజు,స్వతంత్ర శాటిలైట్ ఛానల్ రిపోర్టర్ పామర్తి సత్య 6టివి తిరుపతిరావు, బారత్ న్యూస్ రిపోర్టర్ ఉయ్యూరు వెంకట్,న్యూస్ కాపిటల్ రిపోర్టర్ శివ తదితరులు పాల్గొన్నారు.



# గణేష్ మండపాలకు అనుమతులు తప్పనిసరిఎస్ఐ కె.సతీష్ కుమార్



**జి.కొండూరు: సెప్టెంబర్ 3 :(వార్తా ప్రభ ప్రతినిధి)**వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని మండలంలో ఏర్పాటు చేసే లార్డ్ గణేష్ మండపాలు,విగ్రహన్ని ఏర్పటు చేసేవారు తప్పనిసరిగా అనుమతులు తీసుకోవాలని స్థానిక ఎస్ఐ కె.సతీష్ కుమార్ తెలియజేశారు.మంగళవారం ఎస్ఐ విలేకర్లతో మాట్లాడుతూ మంట పాలు,గణేష్ విగ్రహన్ని ఏర్పటు చేయు వారు 7995095800 మొబైల్ నంబర్ కు వాట్సాప్ ద్వారా హాయ్అని సందేశం పంపిస్తే,ఎన్ఒసికోసం అనుసరించాల్సి న ప్రక్రియ మొత్తం వాట్సాప్ ద్వారా వారి యొక్క మొబైల్ ఫోన్ కు వస్తుందన్నారు ఆ తరువాత ganeshutsav.appolice.gov.in అనే వెబ్సైట్ నందు గణేష్ మండపం ఏర్పాటు చేయాలనుకునే కమిటీ సభ్యుల వివరాలు, మంటపం ఏర్పాటు చేయు ప్రదేశం,ఏ పోలీసు స్టేషన్ పరిధి లోకి వస్తుంది,విగ్రహం ఎత్తు, మంటపం ఎత్తు,విగ్రహ ప్రతిష్ఠ ఏ రోజు జరుగు తుంది, నిమజ్జనం ఎక్కడ ఏ సమయం లో చేస్తారు,ఏ వాహనం ద్వారా నిమజ్జనం చేస్తారు వంటి వివరాలను నమోదు చేసి దరఖాస్తు చేసుకోవాలని ఎస్ఐ తెలియజేశారు.దరఖాస్తు సంబంధిత పోలీసు స్టేషన్ ఎస్.హెచ్.ఓ కి వెళుతుందని పేర్కొన్నారు. అనుమతి లేకుండా మండపాలు ఏర్పాటు చేయటం చట్టరీత్య నేరమని,అనుమతి తీసుకోకుండా మండపాలు ఏర్పాటు చేసిన వాటిని తొలగించడం జరుగుతుందని సతీష్ కుమార్ హెచ్చరించారు.

# మట్టి గణపతి ప్రతిమలు వాడుకుందాం.. పర్యావరణాన్ని కాపాడుకుందాం

## ఎమ్మెల్యే పంతం నానాజీ

**కాకినాడ రూరల్ సెప్టెంబర్ 3 :(వార్తా ప్రభ ప్రతినిధి)**కాకినాడ రూరల్ మండలం ఇంద్రపాలెం గ్రామం నందమూరి తారక రామారావు ఉద్యానవనం నందు మన ఊరు - మన బాధ్యత స్వచ్ఛంధ సంస్థ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత మట్టి గణపతి ప్రతిమలు (విగ్రహాలు) పంపిణీ కార్యక్రమంలో కాకినాడ రూరల్ నియోజకవర్గ శాసన సభ్యులు పంతం నానాజీ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రజలకు మట్టి గణపతి విగ్రహాలు పంపిణీ చేశారు.ఎమ్మెల్యేనానాజీ మీడియాతో మాట్లాడుతూ గత 10 సంవత్సరాలుగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న మన ఊరు - మన బాధ్యత స్వచ్ఛంధ సంస్థ వారికి కృతజ్ఞతలు తెలిపారు.. దీనిని స్ఫూర్తిగా తీసుకుని వచ్చే ఏడాదికి నియోజకవర్గంలోని అన్ని గ్రామాలలో గణపతి మట్టి ప్రతిమలు (విగ్రహాలు) ఏర్పాటు చేసే దిశగా అడుగులు వేయాలని ప్రజలకు, స్వచ్ఛంధ సంస్థ వారికి విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలోమేడిశెట్టి రామ్మోహన్ మన ఊరు మన బాధ్యత అధ్యక్షులు,గవర పాపయ్య నాయుడు ఉపాధ్యక్షులు,కార్యదర్శి ఏడిది సత్యనారాయణ,కోశాధికారి రామరాజు,ఇంద్ర పాలెం గ్రామ కమిటీ ప్రెసిడెంట్ దొడ్డిపట్ల అప్పారావు,గవర శ్రీరాములు రూరల్ ఉపాధ్యక్షులు,పూసల యేసు జనసేన గ్రామ కమిటీ ట్రెజరర్, సెక్రటరీ సూతి శ్రీనివాస్, మహిళా నాయకురాలు గుగ్గిలపు విజయ, గుగ్గిలపు శాంతి,వార్త మాలతి,వాడ మొదల రత్నం, పంచాయితీ కార్యదర్శి బి.సత్యనారాయణ, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# రాష్ట్రంలో అందుబాటులో ఉన్న ఇసుక 14,76,958 మెట్రిక్ టన్నులు

## రాష్ట్ర గనులు, అబ్కారీ శాఖ ముఖ్య కార్యదర్శి ముఖేష్ కుమార్ మీనా

**అమరావతి సెప్టెంబర్ 3 :(వార్తా ప్రభ ప్రతినిధి)**రాష్ట్రవ్యాప్తంగా కురుస్తున్న భారీ వర్షాలు, వరదల నేపథ్యంలో ఇసుక సరఫరాలో నెలకొంటున్న స్వల్ప అంతరాయాన్ని త్వరలోనే అధికమిస్తామని వాణిజ్య పన్నుల శాఖ ఛీఫ్ కమీషనర్, గనులు, అబ్కారీ శాఖ ముఖ్య కార్యదర్శి, ముఖేష్ కుమార్ మీనా తెలిపారు. వివిధ రీచ్ ల నుండి సరఫరా నిలిచిపోయిందని, వర్షాలు తగ్గుముఖం పట్టి, రవాణా పరిస్థితులు మెరుగైన తురువాత పూర్తి స్థాయిలో ఇసుక సరఫరా కొనసాగుతుందన్నారు. బుధవారం నాటికి 28 ఇసుక నిల్వ కేంద్రాలలో 14,76,958 మెట్రిక్ టన్నులు అందుబాటులో ఉందన్నారు. మంగళవారం 13,011 మెట్రిక్ టన్నుల ఇసుక కోసం రాష్ట్ర వ్యాప్తంగా 1027 ధరఖాస్తులు అందాయన్నారు. మంగళవారం ధరఖాస్తు చేసుకున్న 1,027 ధరఖాస్తుదారులతో పాటు, పెండింగ్ లో ఉన్న 202 ధరఖాస్తుదారులకు 3,356 మెట్రిక్ టన్నుల ఇసుక, మొత్తంగా 1,229 ధరఖాస్తుదారులకు 16,367 మెట్రిక్ టన్నుల ఇసుకను సరఫరా చేసామన్నారు. పలు చోట్ల రహదారులు దెబ్బతిన్న పరిస్థితిలో వినియోగదారులు తమవంతు సహకారం అందించాలని ముఖేష్ కుమార్ మీనా తెలిపారు.

Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada .krishna Dist. AP. and Published from # 34-2-74, Bellapu Shobhanadri Street, Kasthuribaipeta, Vijayawada. Krishna Dt. AP Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188